ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం జిల్లా వార్తలు
8
సోమవారం 8 జూలై 2024



జిల్లాలో 37మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ఆసిఫాబాద్, జూలై 6: జిల్లాలో ఆదివారం 37మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యధికంగా సిర్పూర్(టి) మండలంలో 76మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా ఆసిఫాబాద్ మండలంలో 4.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అదేవిధంగా చింతలమానేపల్లిలో 74.2, తిర్యాణిలో 52.4, బెజ్జూరులో 46, కౌటాలలో 43.4, కాగజ్‌నగర్‌లో 41.4, లింగాపూర్‌లో38.4, జైనూరులో37, సిర్పూర్(యూ)లో37.2, పెంచికలపేటలో 29.2, రెబ్బెనలో 27, దహెగాంలో 20.8, వాంకిడిలో 16.2, కెరమెరిలో 12.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది.

ఘనంగా కట్టమైసమ్మ బోనాలు



శివసత్తుల నృత్యాలు, బోనాలతో వస్తున్న మహిళలు

కాగజ్‌నగర్, జూలై 7: కాగజ్‌నగర్ సర్‌సిల్క్ శ్రీ కట్టమైసమ్మ దేవాలయం వద్ద ఆదివారం బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల గుండా మహిళలు బోనాలను నెత్తిన మీద పెట్టుకొని శోభయాత్ర నిర్వహించారు. డప్పులు, శివసత్తుల నృత్యాలతో బోనాల పండుగా అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమంలో శ్రీ కట్టమైసమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంగల నాగులు, సెక్రెటరీ శంకర్‌లింగం, కోశాధికారి శ్రీధర్‌చారి, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల గోపాలకృష్ణ, తౌటంరాం ప్రసాద్ పాల్గొన్నారు.

గౌడ కులస్థుల సమస్యలు పరిష్కరించాలి



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

రెబ్బెన, జూలై 7: గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్‌లో ఆదివారం రోడ్డురవాణా బీసీసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గౌడ జనహక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ రాష్ట్ర కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు గౌడ కులస్థుల పెండింగ్ సమస్యలను మంత్రికి వివరించారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగులు, సిద్ధి రాములుగౌడ్, రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ కేసరి అంజనేయులుగౌడ్, జాతీయ కోశాధికారి బాలేశం గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింహులు గౌడ్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

రేపు వారసంత వేలం

చింతలమానేపల్లి, జూలై 7: మండలంలోని బాబాసాగర్‌లో ప్రతిబుధవారం నిర్వహించే వార సంతకు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాల యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ప్రత్యేకాధి కారి ప్రసాద్ తెలిపారు. ఆసక్తిగల వారు రూ.వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

బీమాతో.. ధీమా



ప్రస్తుత కాలంలో ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి క్షేమంగా తిరిగి వస్తాడన్న నమ్మకం లేదు.. ఒక వేళ అనుకోని పరిస్థితుల్లో జరగరానిది జరిగితే.. ఆ కుటుంబం రోడ్డున పడుతుంది. అటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పేద వారికి అందుబాటులో ఉండే విధంగా తపాలా శాఖ ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం చేకూరేలా తపాలా బీమాను అందుబాటులోకి తెచ్చింది. వాటిని సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ కోరుతోంది..

- పేదల కోసం అందుబాటులోకి పోస్టల్ ఇన్సూరెన్స్
- తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజీ
- సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్‌శాఖ అవగాహన

కాగజ్‌నగర్ టౌన్, జూలై 7: అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందేందుకు తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పిస్తోంది. ఈ ప్రమాద బీమా చేసుకుంటే కుటుంబంలోని పెద్దలకు ధీమాగా ఉంటుందని ప్రత్యేకంగా తపాలశాఖ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోంది. ఓ కుటుంబంలోని పెద్ద దిక్కు ఏదైనా ప్రమాదంలో కోల్పోతే కుటుంబసభ్యులకు ప్రయోజనం కలిగే విధంగా తీర్చిదిద్ది ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చక్కని పాలసీలను ప్రవేశపెడుతున్నారు. ఇందులో భాగంగా రూ.10లక్షల నుంచి రూ 15లక్షల వరకు ప్రయోజనంతో హెల్త్‌ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ఇన్స్యూరెన్సు స్కీంలను ప్రవేశపెట్టారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ కోరుతోంది. టాటా, నివా, ఆదిత్య బిర్లా, స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలు, తపాలశాఖ సంయుక్త ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియంతో రూ.10లక్షల నుంచి రూ 15లక్షల ప్రమాద బీమా అందిస్తోంది. 18 నుంచి 65ఏళ్ల లోపు వారు ఈ పథకానికి అర్హులు. ఏడాదికి ఒకేసారి రూ.520, రూ.555, రూ.549, రూ. 559ప్రీమియంతో ఆయా సంస్థలు రూ.10లక్షలు, రూ.755, రూ.749, రూ.799తో రూ.15లక్షలు ప్రయోజనం అందిస్తున్నాయి. పాలసీదారు ప్రమాదవశాత్తు మృతిచెందిన సమయాల్లో మాత్రమే వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు బీమా ప్రయోజనం అందుతుంది.

ఎన్నో ప్రయోజనాలు..

తపాలాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న హెల్త్‌ప్లస్, ఎక్స్‌ప్రెస్ ఇన్సూరెన్స్ స్కీంలతో ప్రమాదంలో మృతి చెందినా, ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం కలిగినా, కాలు/చేయి కోల్పోయినా, పక్షవాతం సంభవించినా బీమా డబ్బు మొత్తం చెల్లిస్తారు. అలాగే పాలసీదారు పిల్లలు చదువుకుంటూ ఉంటే అదనంగా రూ.50వేలు/రూ.1లక్ష వరకు ప్రయోజనం చేకూరుతుంది. పెళ్లీడుకు వచ్చిన పిల్లలకు రూ. 50వేలు/రూ.లక్ష వరకు ప్రయోజనం పొందవచ్చు. ప్రమాదంలో గాయాలతో ఆస్పత్రిలో చేరితే వైద్య ఖర్చులకు రూ.లక్ష వరకు చెల్లిస్తారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రోజుకు రూ. 500/1000 వరకు, ఐసీయూలో ఉంటే రూ.1000/2000 అందిస్తారు. పాలసీదారు మృతిచెందితే అంత్యక్రియల ఖర్చుకు రూ.5వేల ఆర్థిక సహాయం పొందవచ్చు. ప్రమాదంలో ఎముకలు విరిగితే రూ. 25వేలు వరకు పొందవచ్చు. పాలసీ గడువుకాలంలో ఒకసారి ఆరోగ్య తనిఖీ, అపరిమిత టెలీ కన్సల్టెన్సీ ప్రయోజనాలు పొందవచ్చు. వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తకుండా చూడవచ్చు. ఇలా ఎన్నో రకాలుగా ఆయా సంస్థలు పోస్టల్ శాఖ ద్వారా తమతమ ప్రీమియం మొత్తాలతో పలురకాలైన బీమా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి.

సద్వినియోగం చేసుకోవాలి..

-సతీష్, పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్, కాగజ్‌నగర్



స్టార్‌హెల్త్, బజాజ్ అలియంజ్, నివా, ఆదిత్య బిర్లా, టాటాహెల్త్ ఇన్సూరెన్స్, పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో హెల్త్ ఇన్సూరెన్సు స్కీంలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికి ఎన్నో కుటుంబాలు పథకం ద్వారా బీమా క్లెయిమ్ పొందాయి. ప్రీమియం ప్రారంభించిన 15రోజుల తర్వాత నుంచి బీమా వర్తిస్తుంది. పాలసీదారు మృతిచెందితే ఎఫ్ఐఆర్ కాపీ, ఇతర ధ్రువీకరణ పత్రాలతో క్లెయిమ్ చేసుకున్న నెల రోజుల్లో బీమా ప్రయోజనం అందుతుంది. పోస్టాఫీసులో ఖాతా కలిగిఉండాలి. ఈహెల్త్ ఇన్సూరెన్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇంగ్లే కేశవ్‌రావ్

జైనూర్, జూలై 7: పూలాజీ బాబా సంస్థాన్‌లో వచ్చే వారంలో నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సిద్దేశ్వర్ సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్‌రావ్ కోరారు. మండలంలోపి పట్నాపూర్ సిద్దేశ్వర్ సంస్థాన్‌లో ఆదివారం గురు పౌర్ణమివేడుకలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్రంలోని మహారాష్ట్ర, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాలనుంచి వచ్చే భక్తుల కోసం భోజన సదుపాయం, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. అదేవిధంగా భక్తులకు అన్నిసదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. గురుపౌర్ణమి వేడుకలను కలిసికట్టుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ కందారె బాలాజీ, సభ్యులు దుక్రె సుభాష్, వామన్‌రావ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

జోడేఘాట్‌ను సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి



న్యాయమూర్తి అనంతలక్ష్మిని సన్మానిస్తున్న ఆదివాసీ మహిళలు

కెరమెరి, జూలై 7: గిరిజన పోరాటవీరుడు కుమరంభీం పోరు క్షేత్రం జోడేఘాట్‌ను ఆదివారం జిల్లాజూనియర్ సివిల్‌జడ్జి అనంతలక్ష్మి సందర్శించారు. ఈసందర్భంగా ఆమె భీంవిగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భీం సమాధిని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే మ్యూజియంలో గోండ్ సంస్కృతికి ప్రతిబింబాలైన గుస్సాడీ ప్రతిమలను, ఇతర కళాఖండాలను ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా ఆమెను గ్రామస్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై విజేయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రైళ్ల పునరుద్ధరణ

- సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



రెబ్బెన రైల్వే స్టేషన్

రెబ్బెన, జూలై 7: రైల్వే అధికారులు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెబ్బెన నుంచి హైదరాబాద్, వరంగల్ వెళ్లేందుకు పలు ప్యాసింజర్ రైళ్లు అందుబాటులో ఉండేవి. కొద్ది రోజులుగా కాగజ్‌నగర్-హైదరాబాద్ మార్గంలో మూడో్‌ట్రాక్ పనుల కోసం ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సుల్లో వెళ్లారు. కొన్ని సందర్భాల్లో ఆటోలు, ట్యాక్సీలను ఆశ్రయించారు. వాస్తవానికి రైలు ప్రయాణం చాలా చవక. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలంటూ మూడింతల అదనపు భారం, సమయం కూడా చాలాసేపు అవుతోంది. కరీంనగర్,హైదరాబాద్,వరంగల్ ప్రాంతాలకువెళ్లేవారు రాత్రిళ్లప్రయాణాలను పెట్టుకున్నారు. రద్దీఎక్కువగా ఉండటంతో బస్సుల్లో ఆన్‌లైన్‌టికెట్‌లు దొరకని పరిస్థితి ఏర్పడింది. రైళ్ల పునరుద్దరణతో ఇక రానున్న పండుగకు సమస్య తీరినట్లయింది.

కాషాయ ధ్వజమే గురువు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సతీష్‌బాబు

ఆసిఫాబాద్ రూరల్, జూలై 7: ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవకులు కాషాయ ధ్వజాన్ని గురువుగా భావించి పూజిస్తారని బోనగిరి సతీష్‌బాబు, దువులూరి మురళీధర్‌జీ అన్నారు. ఆదివారం శ్రీ సరస్వతీ శివుమందిర్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులు మాట్లాడారు. స్వయం సేవకులందరికి ఈ రోజు చాలా పవిత్రమైనదని అన్నారు. జాతీయ జీవనానికి, హిందూ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పరమపవిత్ర భగవధ్వజాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శ్రేష్ఠ గురువుగా స్వీకరించారన్నారు. కార్యక్రమంలో ఖండ కార్యవవాహ గుండేటి కోటేశ్వరరావు, ఖండ కార్యకారణి గుర్రాల వెంకటేశ్వర్లు, నాగుల శ్రీనివాస్, కిడిపాక వేణుగోపాల్, నల్లొండ రమేష్, వైరాగరె ప్రబోధ్‌కుమార్, లక్ష్మీకాంత్ ఆచార్య, మధునయ్య, ముక్క కృష్ణమూర్తి, పెద్యాల సదాశివ్, గణేష్, శ్రావణ్‌గౌడ్, ప్రణయ్, సాయి, వర్షిత్, సాయిశివ, మణికంత, ఇస్తారి, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి, జూలై 7: మండలకేంద్రంలోని అర్జుగూడలో ఆదివారం పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, ఆలయ ప్రారంభోత్సవాన్ని గ్రామస్థులు కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్ఛారణ, హోమం, బలిహారణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పోచమ్మ ఆలయానికి డీఎంఎఫ్టీ నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కోవ లక్ష్మి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్, నాయకులు సరస్వతీ, పీఏసీఎస్ చైర్మన్ పెంటు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



మహాసభలను విజయవంతం చేయండి

శ్రీరాంపూర్, జూలై 7: సింగరేణి కోల్‌మైన్స్ కార్మికసంఘ్(బీఎంఎస్) 28వ ద్వైవార్షిక మహాసభలు ఈనెల14న శ్రీరాంపూర్‌ఏరియా సీఈఆర్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మహాసభల పోస్టర్లను ఆదివారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను మహాసభల్లో చర్చించి వాటి అమలుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యాన్ని కోరతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాగం రాజేందర్, గూడ శ్రీకాంత్, జెల్ల తిరుపతి, కట్కూరి సతీష్, దొంతుల రాజేంద్ర ప్రసాద్, గోనె రామకృష్ణ, అడిగొప్పుల రాజకుమార్, కుంట రాజు, పోతరాజు రాజేందర్, ఆసరి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: సింగరేణిలో యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బీఎంఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. ఈనెల14న శ్రీరాంపూర్ ఏరియాలో జరిగే యూనియన్ మహాసభలను జయప్రదం చేయాలనికోరారు. పలువురుకార్మికులు బీఎంఎస్‌లోచేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. సమావేశంలో జిల్లాకార్యదర్శి రాజుయాదవ్, వీరన్న, సంపత్, కుమార్, ప్రదీప్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నూతన కమిటీ: మందమర్రి ఏరియా నూతనకమిటీని సత్తయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏరియాఉపాధ్యక్షుడిగా రమేష్, కార్యదర్శిగా గుర్రం ప్రదీప్‌కుమార్, ప్రచార కార్యదర్శులుగా నరేష్, శ్రీనివాస్, అఖిలేష్, సురేష్, సంయుక్తకార్యదర్శులుగా వినయ్‌కుమార్, వెంకటేష్, నరేష్ సంతోష్, కోశాధికారిగా రవీందర్‌ను ఎన్నుకున్నారు.

కార్డుల సంస్కృతి వద్దు : ఏఐటీయూసీ

శ్రీరాంపూర్, జూలై 7: క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పసుపు, ఎరుపు కార్డులను ప్రవేశపెట్టాలనే యాజమాన్య నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కె వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా తెలిపారు. స్థానికంగా నిర్వహించిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ పసుపు, ఎరుపు కార్డుల అమలును వెనక్కి తీసుకోకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, నాయకులు రాచర్ల చంద్రమోహన్, ప్రసాద్ రెడ్డి, సంపత్, మైనింగ్‌స్టాఫ్ ఏరియా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి మారపల్లి బాపు, తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులు



వాంకిడిలో బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూల మాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఆసిఫాబాద్, జూలై 7: ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాబుజగ్జీవన్‌రామ్ చౌక్‌లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎమ్మార్పీఎస్ జాతీయ పాధ్యక్షుడు కేశవరావు, జయరాజ్, అశోక్, రామచందర్, నరేష్, ప్రతాప్, యశోద, శంకర్, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని బాబుజగ్జీవన్ రామ్ కమ్యూనిటీ భవనంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మొండి, అశోక్, రాజేష్, ఇస్తారి, శంకర్, రాజయ్య, రవి, వనేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు/చింతలమానేపల్లి: హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం బెజ్జూరు, బారెగూడ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. అలాగే ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణమాదగ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. చింతలమానేపల్లిలో బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, శ్రీనివాస్, శ్రీశైలం, మహేష, నాగేష్, తిరుపతి, అశోక్, చింతలమానేపల్లి మండలం కర్జవెల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మయ్య, మహేష్, శంకర్, నారాయణ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద స్థానిక నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు జల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎనలేని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గద్దెల కిషోర్, మంత్రి మల్లేష్, బన్నలింగమూర్తి, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖయ్యూం, చైతన్య వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌక్‌లో దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేశారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో శంకర్, మాజీ సర్పంచ్‌లు మొనీష్, బాపు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకల్లో హాజరైన నాయకులు



బెజ్జూరులో జెండావిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కౌలు రైతుకు సాగు కష్టాలు

- వర్తించని ప్రభుత్వ పథకాలు
- ఏటేటా పెరుగుతున్న కౌలు ధరలు
- పెట్టుబడులకు సైతం నోచుకోక అవస్థలు

జైపూర్, జూలై 7: కౌలు రైతులు సాగులో కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఏటా పెట్టుబడులు పెరిగి ప్రభుత్వ ప్రోత్సాహం కరువై నష్టాలను చవి చూస్తున్నారు. పుడమిని నమ్ముకుని స్వేదం చిందించినా అప్పులే మిగులుతున్నాయి. సాగు బలోపేతం దిశగా ప్రభుత్వం అమలులోకి తెస్తున్న పెట్టుబడి పథకంతోనైనా అండ దొరుకుతుందనుకునే తరుణంలో కౌలు రైతుల ఆశలు ఆవిరయ్యాయి. కోటి ఆశలతో సాగుతున్న కౌలు రైతులను కష్టనష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. జిల్లాలో సుమారు 28,584 మంది కౌలు రైతులు ఉన్నట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా. కొత్త ప్రభుత్వం కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించడంతో ఈ సారైనా అందుతుందేమోనని



ఆసరా అవుతుందని సంతోషించాను..

గత కొన్నేండ్లుగా కౌలు భూములపైనే ఆధారపడి రెక్కల కష్టాన్ని నమ్ముకుని సాగు చేస్తున్నాం. బ్యాంకుల నుంచి రుణ సహాయం లేకపోవడంతో ప్రైవేటు పెట్టుబడులే దిక్కుగా మారాయి. ప్రభుత్వం వానాకాలం సాగు నుంచి కౌలు రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తామనడంతో కాస్త ఆసరా అవుతుందని సంతోషపడ్డాం. కానీ ఇప్పట్లో అందించేలా లేదు.

- మైల్లేష్, కౌలు రైతు , నెన్నెల



దుక్కి చేస్తున్న రైతు

ఆశగా కౌలు రైతులు ఎదురు చూస్తున్నారు. కౌలు రైతులు గుర్తింపు కార్డులకు నోచుకోక ప్రభుత్వం అందించే రాయితీలు వర్తించడం లేదు. పంటల రుణాలు అందక , పంటల భీమా సౌకర్యం లేక పంటలు నష్టపోయిన సమయంలో పరిహారం అందడం లేదు. ఎకరాకు రూ. 20 వేల నుంచి 25 వేలు చెల్లించి కౌలుకు తీసుకుంటున్నారు. ఈ ధరలు యేటేటా పెరుగుతున్నాయి. అయినా జీవనాధారం కోసం 5 నుంచి 10 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రైవేటు ఎలక్ట్రీషియన్ పట్టణ కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మంచిర్యాల అర్బన్, జూలై 7: జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణ ప్రైవేటు ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కాగా ఆదివారం ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ రావుల ఉప్పలయ్య, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలోని ప్రతీ సభ్యుడు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు, హెల్త్ కార్డు తీసుకొని ప్రభుత్వం తరుపున వచ్చే సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. అధ్యక్షుడిగా రాజలింగు, కార్యదర్శిగా బాబా, ఉపాధ్యక్షులుగా భూపెల్లి రమేశ్, వంగపల్లి అంజిత్‌రావు ఎన్నికయ్యారు. ఉప కార్యదర్శిగా దేష్కేంధర్ సాయికిరణ్, కోశాధికారిగా గాదాసు రఘువీర్, ప్రమాణ గౌరవ సలహాదారులుగా ఉప్పుల రాంబాబు, వంగపల్లి వంశీకృష్ణ, ముషీర్, వరదరాజు, రాజేశం ఎన్నికయ్యారు.

మాంసం విక్రయ దుకాణాల తనిఖీ

రామకృష్ణాపూర్, జూలై 7: పట్టణంలోని రాజీవ్‌చౌక్ ప్రాంతంలో మాంసం విక్రయ దుకాణాలను ఆదివారం మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసం విక్రయించేటప్పుడు దుకాణాలలో ఈగలు, దోమల తెరలను వినియోగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌కుమార్, పర్యావరణ ఇంజనీర్ సంతోష్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణిలో బొగ్గు బావులు తవ్వాలి

- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

మందమర్రి టౌన్, జూలై 7: తెలంగాణాలోని ఆరు జిల్లల్లో విస్తరించి ఉన్న సింగరేణిలో బొగ్గు బావులను తవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయా కార్మిక సంఘాల నాయకులు అన్నారు. సీసీఆర్ క్లబ్‌లో సింగరేణి పరిరక్షణ నిరుద్యోగ నిర్మూళనకు ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు బ్లాకుల వేలంపాటలు సరికాదని తెలిపారు. సింగరేణిలో భూగర్భ గనులతోనే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని, ఓసీల్లో కాంట్రాక్టు కార్మికుల పద్ధతి కాకుండా పర్మినెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దీనిపై యువత దశల వారీగా ఐక్య పోరాటాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశా నికి హెచ్ రవిందర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీఐటీ యూ రాష్ట్ర నాయకులు నాగరాజు గోపాల్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏఐటీయూసీ దాగం మల్లేష్, ఐఎన్టీయూసీ శంకర్‌రావు, జాఫర్, ఏఐఎఫ్‌టీయూ రాములు, సింగరేణి గని కార్మిక సంఘం నాయకులు మహేష్, సీఎల్‌సీ నేత సారయ్య, హెచ్ఎంఎస్ జె శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు ఎండి మునీర్, పరందాంకుమార్, చాట్లపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలం చదునుపై వివాదం



చదును చేసిన స్థలం

మందమర్రిటౌన్, జూలై 7: పట్టణంలోని కేకే ఓసీపీ సమీపంలో గల శ్మశానవాటికలోని స్థలాన్ని ఊరు మందమర్రికి చెందిన ఓ వ్యక్తి ఆదివారం చదును చేయడం వివాదస్పదంగా మారింది. ఆ స్థలంలో సమాధులు ఉన్న కుటుంబ సభ్యులు ఎందుకు చదునుచేస్తున్నావని సదరు వ్యక్తిని ప్రశ్నించారు. తమ కుటుంబీకులకు చెందిన సమాదుల ఆనవాళ్లు లేకుండా ఎందుకు చేస్తున్నావని నిలదీశారు. ఈ స్థలం తనదేనని ఇందులో సమాధులున్న విషయం తనకు తెలియదని సదరు వ్యక్తి చెప్పాడు. ఇక్కడ ఎందుకు సమాధాలు కట్టారని సదరు వ్యక్తి వాగ్వాదానికి దిగాడు. విషయం తెలుసుకున్న మందమర్రి సీఐ శశిదర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌లు వెళ్లి గొడవ జరగకుండా అడ్డుకున్నారు. ఈ భూమికి సంబంధించిన పత్రాలు ఉన్నాయని సదరు వ్యక్తి పోలీసులకు చెప్పాడు. సీఐ, ఎస్ఐలు అందరిని అక్కడ నుంచి పంపించివేశారు.

శాఖాహారంతోనే ఆరోగ్యం

మందమర్రిటౌన్, జూలై 7: శాఖాహారంతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని , అన్ని విటమిన్‌లతో కూడిన ఆకుకూరులను భుజించాలని పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రాజు, కొంపెల్లి రమేష్, లత అన్నారు. పట్టణంలోని పెట్రోలు బంకు జాతీయ రహదారి వద్ద ఆదివారం శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పెట్రోలు బంకు నుంచి కోల్‌బెల్ట్ రోడ్డు మీదుగా అంగడిబజార్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు శాఖాహారంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.



రోడ్డుపై గుంతల్లో నిలిచిన నీరు

అధ్వానంగా రోడ్లు

- రోడ్డుకిరువైపులా వర్షం నీరు ● డ్రైనేజీలు లేక ఇబ్బందులు
- గుంతలుగా మారుతున్న రోడ్డు ● పట్టించుకోని అధికారులు

సిర్పూర్(టి), జూలై 7: మండలకేంద్రంలోని కాగజ్‌నగర్- సిర్పూర్(టి)-కౌటాల ప్రధానరహదారిపై ఇరువైపులా డ్రెయినేజీలు లేకపోవడంతో వర్షపునీరు నిలిచి ఇబ్బందికరంగా తయారవుతున్నాయి. కొన్నిసందర్భాల్లో రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో వాహనదారులకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా నిలిచిన నీటి గుంతల్లో దోమలు వ్యాపించి ప్రజలకు విషజ్వరాలు సోకే అవకాశాలు ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేకాధి కారులు స్పందించి గుంతలను పూడ్చి వేయాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుకు ఇరువైపులా నిలిచిన వర్షపు నీరు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కనక వెంకటేష్

జైనూర్, జూలై 7: జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని త్వరగా పరిష్కరించాలని జిల్లా టీచర్స్ ఫెడరేషన్ యునియన్ ప్రధా నకార్యదర్శి కనక వెంకటేష్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గం సమావే శంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో విద్యాపరంగా ఉపాధ్యాయులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. సత్వరమే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి


శారద(ఫైల్)

శ్రీరాంపూర్, జూలై 7: శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణకాలనీలో ఆదివారం విద్యుదాఘాతంతో మహిళ మృతి చెందింది. శ్రీరాంపూర్ ఎస్‌ఐ ఎం సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణకాలనీలోని నివాసం ఉంటున్న తీగుళ్ల శారద(46) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో ఆయాగా పనిచేస్తోంది. ఆదివారం ఉదయం బట్టలు ఉతికి వాటిని ఇంటి ఆవరణలో ఉన్న దండెంపై ఆరేసే క్రమంలో ఆ తీగకు విద్యుత్ ప్రసరించి షాక్‌కు అక్కడికక్కడే చనిపోయింది. శారద భర్త గతంలోనే చనిపోగా, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతురాలి కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఇనుప తీగలకు తడి లేకుండా చూసుకోవాలని అధికారులు తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య


శ్రీనివాస్(ఫైల్)

దండేపల్లి, జూలై 7: మండల కేంద్రానికి చెందిన కటుకూరి శ్రీనివాస్(50) అనే వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి పురుగుల మందు తాగి ద్వారక వద్ద గోదావరి నదిలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు దండేపల్లి ఎస్సై గర్రం ఉదయ్‌కిరణ్ తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. శ్రీనివాస్ కొంత కాలం నుంచి మతిస్థిమితం సరిగా లేక బాగా మద్యం సేవించేవాడు. ఇదే క్రమంలో శుక్రవారం గేదెను మందలో కలిపి వస్తానని తన మోపెడ్‌పై వెళ్లాడు. సెల్‌ఫోన్‌ను ఇంట్లో పెట్టి వెళ్లాడు. ఉదయం వెళ్లిన శ్రీనివాస్ సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. ద్వారక వద్ద ఆదివారం ఉదయం గోదవరి నీటిమడుగులో శ్రీనివాస్ మృతదేహం కనిపించింది. కొంత దూరంలో అతడి మోపెడ్, పురుగుల మందు డబ్బ పడి ఉన్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు.

బావిలో దూకి యువకుడు..

మందమర్రి టౌన్, జూలై 7: పట్టణంలోని దీపక్‌నగర్‌కు చెందిన సురమల్ల ప్రణయ్ (30) అనే యువకుడు ఆదివారం సాయంత్రం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని పొలాల మధ్య గల పాడుపడ్డ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన ప్రణయ్ మిత్రుడు చింటు అతడిని కాపాడేందుకు బావిలో దూకాడు. ప్రణయ్ కనబడక పోడంతో పైకి వచ్చి ఈ విషయాన్ని ప్రణయ్ తల్లి సరితకు తెలియజేశాడు. పోలీసులకు సమాచారం అందించగా వెంటనే ఎస్సై రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పైకి తీశా రు. కాపాడేందుకు ప్రయత్నించిన చింటును వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు.కొద్ది రోజులుగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రణయ్ ఇంటికి పెద్ద కొడుకు కావడంతో తల్లి రోదనలు మిన్నంటాయి.

చికిత్స పొందుతూ బాలుడి మృతి


జాన్సన్(ఫైల్)

మందమర్రిటౌన్, జూలై 7: పాముకాటుకు గురైన పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన జాన్సన్(9 నెలలు) వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మూడు రోజుల క్రితం ఇంట్లో పడుకున్న జాన్సన్‌ను కట్లపాము కాటు వేసింది. దీంతో తల్లిదండ్రులు వరంగల్‌లోనీ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జాన్సన్ ఆదివారం పరిస్థితి విషమించి మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి.

మాజీ మంత్రి సేవలు అభినందనీయం

మందమర్రిటౌన్, జూలై 7: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి దివంగత మాజీ మంత్రి శ్రీనివాస్ చేసిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి తెలిపారు. హైదరాబాద్ లో ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహిం చిన డీఎస్ సంతాప సభలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. డీఎస్‌తో తన కుటుంబానికి మంచి అనుబంధం ఉందని వెల్లడించారు.

అరకొర వసతులు

- అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు
- ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, సిబ్బంది
- పట్టించుకోని అధికారులు, పాలకులు


కన్నెపల్లిలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

కన్నెపల్లి, జూలై 7: కన్నెపల్లి మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు అవసరమైన భవనాలు లేక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లలు, గర్భిణులు అవస్థలు పడుతున్నారు. మండలంలో ప్రస్తుతం అద్దె గదులు, కమ్యూనిటీ హాళ్లు, పాత గదులలో అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇరుకుగా అరకొర వసతులున్న భవనాల్లో చిన్నారులను ఆడించాలన్నా, భోజనం పెట్టాలన్నా అంగన్‌వాడీ ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధిహామీ పథకం కింద అంగన్‌వాడీ భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవన నిర్మాణానికి రూ.8 లక్షల చొప్పున నిధులను కేటాయించారు. కాగా ఈ అంగన్‌వాడీ భవనాల నిర్మాణాల పనులు మధ్యలోనే ఆగిపోయాయి.

● **మండల వ్యాప్తంగా..**

మండలంలో 30 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నారు. ఇందులో రెండింటికి మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 14 అద్దె భవనాల్లో, 12 ప్రభుత్వ పాఠశాలల భవనాల్లో, గ్రామపంచాయతీ, కమ్యూనిటీ హాలులో ఒక్కొక్కటి కొనసాగుతున్నాయి. అయితే అద్దె భవనాలు ఇరుకుగా ఉండడం, కొన్ని పాతబడి ఉండడం కేంద్రాల నిర్వహణకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం ఇచ్చే అరకొర అద్దె కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో ఇంటి యాజమానుల నుంచి సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్ని కేంద్రాలు పాఠశాలలకు సంబంధించిన పాత గదుల్లో నడుస్తున్నాయి. దీంతో గర్భిణులు, పిల్లలు, టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కాసిపేట, జూలై 7: అశ్వారావుపేట దళిత ఎస్‌ఐ ఆత్మహత్యకు కారణమైన సీఐ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్‌మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసు వ్యవస్థలో కూడా కులాన్ని అంటగట్టి ఒక ఎస్‌ఐ ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రవర్తించిన సీఐ విధుల నుంచి తొలగించాలని కోరారు.

కరాటే మాస్టర్స్ మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కార్యవర్గం

నస్పూర్, జూలై 7: మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కరాటే మాస్టర్స్ నూతన కార్యవర్గాన్ని నస్పూర్‌లో జరిగిన ఆదివారం నిర్వహిస్తున్న సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోకపల్లి నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీనివాస్, కోశాధికారిగా పోచంపల్లి వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా కుందేల్ల రవి, నర్సయ్య, మోయిన్, రంగు రమేశ్, జాయింట్ సెక్రటరీలుగా సౌమ్య, చందు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కర్ణ వెంకటేశ్ ఎన్నికయ్యారు.

మైదానంలో నిలుస్తున్న నీరు


ప్రగతి మైదానంలో నిలిచిన వర్షపు నీరు

శ్రీరాంపూర్, జూలై 7: శ్రీరాంపూర్‌లోని ప్రగతి మైదానంలో వర్షం కురిసిందంటే నీరు నిలస్తోంది. కోల్‌బెల్ట్ స్థాయి హాకీ క్రీడల కోసం మంచిగా ఉన్న గ్రౌండ్‌ను తవ్వి మట్టి పోశారు. అయితే క్రీడా పోటీలు భూపాలపల్లి ఏరియాకు తరలిపోయాయి. మట్టి పూర్తిస్థాయిలో పోయకపోవడంతో పెద్ద ఎత్తున గుంతలు ఉండి వర్షాలకు నీరు నిండుతోంది. వర్షపు నీటితో క్రీడాకారులు, వాకింగ్ చేసేవారు ఇబ్బందులు పడుతు న్నారు. సింగరేణి అధికారులు స్పందించి గుంతల్లో మట్టిపోసి నీరు నిల్వకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

పీహెచ్‌సీలో సిబ్బంది కొరత

- ప్రసవం కోసం వస్తున్న వారికి నిరాశే
- పట్టించుకోని అధికారులు

జైపూర్, జూలై 7: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యం అందని ద్రాక్షలా మారుతోంది. ఆసుపత్రు ల్లో ప్రసవాలు పెంచాలని, నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని ప్రభుత్వం సూచిస్తోంది. అయితే పీహెచ్‌సీలో సిబ్బంది కొరతతో ప్రసవాలు చేయడం లేదు. రెండు నెలలుగా వేరే ఆసుపత్రులకు రెఫర్ చేయడంతో ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలనే ఆసక్తి పోతుంది.

- 27 గ్రామపంచాయతీలు..

పీహెచ్‌సీ పరిధిలో 27 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నిరుపేదలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తున్నారు. ఆసుపత్రికి ఇద్దరు స్టాఫ్‌నర్సులు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూ డా లేరు. ఇద్దరు వైద్యులకు ఒకరు మాత్రమే పనిచేస్తున్నాడు. ఉన్న ఒక్క వైద్యుడు సమావేశాలకు, ప్రభుత్వ కార్యకలాపాలకు వెళితే ఆసుపత్రిలో వైద్యం చేసే వారు ఉండడం లేదు. దీంతో పాటు స్టాఫ్ నర్సుల కొరత కారణంగా ప్రసవాలు జరగడం లేదు. ప్రసవం అనంతరం తల్లీబిడ్డల క్షేమం చూడాల్సి ఉన్నందున డెలివరీలు చేయడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులను, వైద్యులను నియమించి వైద్యం అందేలా, ప్రసవాలు జరిగేలా, చూడాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.


జైపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సిబ్బంది అవసరం ఉంది..

ఆసుపత్రిలో ఇద్దరు స్టాఫ్ నర్సులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఎవరు లేరు. నేను ఈ నెల 18న పీహెచ్‌సీలో బాధ్యతలు స్వీకరించాం. సిబ్బంది కొరత కారణంగా వైద్యం కోసం వచ్చిన వారిని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నాం. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాను.

\- ముస్తాఫా, జైపూర్ పీహెచ్‌సీ వైద్యుడు

కంటి వైద్య శిబిరానికి స్పందన

బెల్లంపల్లి, జూలై 7: బెల్లంపల్లి మండలంలోని లంబాడి తండాలో బెల్లంపల్లి లయన్స్‌క్లబ్, మేము సైతం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. నేత్ర వైద్య నిపుణులు అంజయ్య, జనని ఆస్పత్రి గైనకాలజిస్టు పూజిత సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 100కి నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో 22 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరం ఉండగా బెల్లంపల్లి లయన్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్‌లు చేయిస్తామని క్లబ్ అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పైడాకుల రాజన్న, ట్రెజరర్ ఆదర్శవర్ధన్ రాజు, సభ్యులు పాపయ్య, రాజలింగం, సువర్ణ, ప్రభాకర్, సమ్మయ్య, యూత్‌వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, జనని ఆసుపత్రి సిబ్బంది సంతోష్, అరుణ్,సాయి, శ్రీజ, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

వేలాలలో వైద్య శిబిరం

జైపూర్, జూలై 7: మంచిర్యాల లయన్స్‌క్లబ్, గోల్డెన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వేలాల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. వంద మందికి బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 50 మందికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించి 20 మందిని కంటి ఆపరేషన్‌ల కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి బాలమోహన్, డాక్టర్ సుగుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రమేశ్ రాథోడ్ మరణం తీరని లోటు

నస్పూర్, జూలై 7: ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ మరణం అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటని పలువురు వక్తలు అన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మంచిర్యాల నియోజకవర్గం ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ రాథోడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే, ఎంపీగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. ఈ సంతాప సభ మాజీ సర్పంచు, తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జక్కుల రాజేశం అధ్యక్షతన జరుగగా మాజీ ఎమ్మెల్యే బొడ జనార్దన్, నేతలు ముకేష్ గౌడ్, బెల్లంకొండ మురళిధర్, గురువయ్య, బండారి మల్లేష్, కాశెట్టి నాగేశ్వర్, మాజీ సర్పంచు తిప్పని రామన్న, కొప్పర్తి రాజం, జక్కుల కుమార్, రాజారావు, బేర పోచయ్య, బొడ్డు చిన్నయ్య, చిలుముల నాగరాజు, రమేశ్ రాంబాబు, సంపత్, సదానందం, కిష్టయ్య, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్సీ విఠల్


డీసీసీ అధ్యక్షుడి విశ్వప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 7: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ ఆదివారం డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరిన విఠల్ డీసీసీ అధ్యక్షుడిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ బాలేష్‌గౌడ్, నాయకులు చరణ్, ప్రకాష్‌రావు, కళావతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్


కాంగ్రెస్‌లో చేరుతున్న షబ్బీర్ హుస్సేన్

కాగజ్‌నగర్, జూలై 7: కాగజ్‌నగర్ పట్టణ మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్ ఆదివారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య


శివమ్‌కుమార్(ఫైల్)

సిర్పూర్(టి), జూలై 7: మండలకేంద్రానికి చెందిన ఎం శివమ్‌కుమార్(32) ఆదివారం ఎవరూ లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఎస్సై రమేష్, మృతుడి తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. శివమ్‌కుమార్‌కు ఆరు సంవత్సరాలుగా మతిస్థిమితం సరిగాలేదు. ఎన్ని చికిత్సలు చేయించినా మార్పు రాలేదు. ఆదివారం తల్లి కూతురితో కలిసి కిరాణ సామగ్రి కోసం బయటికివెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న శివమ్‌కుమార్ తలు పులు వేసుకుని ఉరి వేసుకున్నాడు. తల్లి ఇంటికి వచ్చి చూసేసరికి మృతిచెంది ఉన్నాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

దహెగాం(పెంచికలపేట), జూలై 7: పోడు భూములు సాగు చేసుకుంటున్న నేతకాని (మహర్) కులస్తులకు పట్టాలు ఇవ్వాలని నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడినర్సయ్య, ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం పెంచికలపేట మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ నిరుపేద నేతకానిలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లహన్‌రాజ్, ప్రేమానందమ్, ఏమాజీ, రాజేశ్వర్, శివకుమార్, దామోదర్ పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాల్లో అకాడి పూజలు


సిర్పూర్(యు)లో అకాడి వనదేవతకు పూజలు చేస్తున్న ఆదివాసీలు


జైనూరులో వనదేవతకు పూజలు చేస్తున్న ఆదివాసీలు

సిర్పూర్(యు), జూలై 7: మండలంలోని గ్రామాల్లో ఆదివారం ఆదివాసీలు అకాడి (రాజుల్క్) వనదేవతల పూజలు నిర్వహించారు. ప్రతిసంవత్సరం ఈనెలలో అకాడి వనదేవతల పూజలు నిర్వహించడం ఆదివాసీల అనవాయితీ. వర్షాకాలం ప్రారంభం కావడంతో అడవిలో కొత్త మేత రావడంతో ఆదివాసీలు తమ పశువులకు ఎలాంటి ఆపద రాకూండా చూడాలని వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. మండలంలోని ప్రెసిండెంట్‌గూడ, సిర్పూర్ (యు) తదితర గ్రామల ఆదివాసీలు అకాడి పూజలు ఘనంగా జరుపుకున్నారు.

జైనూర్: మండలంలోని జంగాం పంచాయతీలో గల భీంజీగూడలో ఆదివారం ఆదివాసులు అకాడి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సంప్రదాయబద్ధంగా వనదేవతకు పూజలు చేసి మొక్కుకున్నారు. అదేవిధంగా వనదేవతకు నైవిద్యం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పెందుర్ దాదారావ్, దేవారి, సంజీవ్, నాగోరావ్, మనోహర్, మారుతి, బారిక్‌రావ్, దత్తు పాల్గొన్నారు.

'పండోక్న మహాభారతం' పుస్తక రచయితకు సన్మానం


తోడసం కైలాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

సిర్పూర్(యు), జూలై 7: ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో ఆదివారం ఉపాధ్యాయుడు తోడసం కైలాస్ రచించిన పండోక్న మహాభారత్ కథ గోండి భాష పుస్తకంను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, ఆసిఫాబాద్ మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. గోండి భాషలో మహాభారతం పుస్తకం రచించినందుకు ఆయనను అభినందించారు. గోండి ధర్మానికి సంబంధించిన సంస్కృతి, సంప్రదాయ పుస్తకలను ఇక ముందు రచించాలని వక్తలు కోరారు. ప్రభుత్వం పరంగా తోడసంకైలాస్‌ను ప్రోత్సహించాలని కోరారు. ఆయనకు ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో జిల్లా గోండి ధర్మకోయ పున్యెం నాయకులు సిడం అర్జుమాస్టర్, ఆర్కమానిక్‌రావు, ఆత్రం ఆనంద్‌రావు, కోట్నాక కోశేరావు, కొరెంగ సీతారాం, ఆత్రం శంకర్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి


విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సిర్పూర్(టి), జూలై 7: మండలంలోని ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు లోనవెల్లి పీహెచ్‌సీ డాక్టర్ నవత పేర్కొన్నారు. వారంలో ఒక రోజు ఒక వసతి గృహంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మండలంలో పది వసతి గృహాలు ఉండగా హెల్త్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, భోజనం, స్వచ్ఛనీరు, రోజు వారి కాలకృత్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే మండలకేంద్రంలోని ప్రభుత్వసామాజిక ఆసుపత్రిలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నామన్నారు.

అసౌకర్యాల మధ్య బెజ్జూరు వారసంత


బెజ్జూరులో వర్షంలో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

బెజ్జూరు, జూలై 7: మండలకేంద్రంలో ప్రతి ఆది వారం నిర్వహించే వారసంత అసౌర్యాల మధ్య కొనసాగుతోంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో క్రయ, విక్రయదారులు తీవ్ర అవస్థలుపడుతున్నారు. వారసంతలో వ్యాపారులు కూర్చోవడానికి కనీసం గద్దెలు కూడా లేవు. దీంతో వర్షాలు కురిసినప్పుడల్లా సామగ్రిపై వరదనీరు చేరుతోంది. సీసీ దారులు లేనికారణంగా మార్కెట్ అంతా బురదమయంగా మారుతోంది. దీంతో వినియోగదారులు మార్కెట్‌కు రావాలంటేనే జంకుతున్నారు. వారసంత వేలంద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం సమకూ రుతున్నప్ప టికీ అధికారులు కనీస సదుపాయాలు కల్పించడం లేదని వ్యాపారులు, వినియోగదారులు పేర్కొంటు న్నారు. ఇటీవల సంతవేలం వేయగా రూ.2.20లక్షల ఆదాయం సమకూరింది. అయినప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నా రన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా అధికారులు వారసంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటారో లేక ఎప్పటిలాగే కొనసాగిస్తారో వేచి చూడాలి.

నజ్రూల్‌నగర్‌లో జగన్నాథుడి రథయాత్ర


రథయాత్రలో పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్, ప్రజలు

కాగజ్‌నగర్, జూలై 7: కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్‌లో ఆదివారం సాయంత్రం జగన్నాథుడి రథయాత్ర కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ పూజ కార్యక్రమాలను నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర వేదమందిర్ నుంచి ప్రారంభమైన పలు క్యాంపుల గుండా సాగింది. ఒరిస్సాలో పూరి జగన్నాథ దేవాలయలంలో జగన్నాథుడి రథయాత్రను పురస్కరించుకొని ఏటా ఇక్కడి నిర్వహించటం అనవాయితీగా వస్తోంది. ఈ యాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొంగ సత్యనారాయణ, అరుణ్‌లోయాతోపాటు కమిటీ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

మంచిర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పర్మినెంట్ సబ్ రిజిస్ట్రార్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా ఇన్‌చార్జిలతోనే నె ట్టుకు వస్తుండడంతో పూర్తిస్థాయిలో పనులు జరుగక అవస్థలు పడాల్సి వస్తోంది. అధికారులు వచ్చి చేరుతుండడం...15 రోజులు గడవకముందే సెలవులపై వెళ్లడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. చుట్టపు చూపుగా వచ్చిపోతున్న అధికారుల వైఖరి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు ప్రభుత్వ ఖజానాకు కూడా భారీగా గండి పడుతోంది.


మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

చుట్టపు చూపులే..

- రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తరుచుగా మార్పులు
- వారానికి ఒక అధికారికి ఇన్‌చార్జిగా పోస్టింగ్
- ఎవరు ఎప్పుడు విధుల్లో ఉంటారో తెలియని పరిస్థితి
- నిలిచిపోతున్న భూముల రిజిస్ట్రేషన్లు

మంచిర్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పర్మినెంట్ సబ్ రిజిస్ట్రార్ లేని కారణంగా కార్యాలయంలో డాక్యుమెంటేషన్ గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. సాధారణ రోజుల్లో సగటున నిత్యం వందకుపైగా రిజిస్ట్రేషన్లు జరుగగా, ప్రస్తుతం వాటి సంఖ్య సగానికి పడిపోయింది. ప్రతి నెలా సగటున నెలలో మొ త్తం 1000 పైచిలుకు రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, సేల్ డీడ్, మార్ట్‌గేజ్, గిఫ్ట్ డీడ్, పార్టేషన్ డీడ్, రిలీజ్ డాక్యుమెంట్లు, లీజ్ డీడ్, మార్పిడి లేదా రద్దు డాక్యుమెంట్లు, వీలునామాలు, దత్తత డీడ్, ట్రస్టులకు సంబం. ధించిన డాక్యుమెంటేషన్ అతి స్వల్పంగా నమోదవుతోంది. ఈ మధ్య కాలంలో అన్ని రకాల డాక్యుమెంట్లకు సంబంధించి సగటున కేవలం 575 మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.

ప్రభుత్వ ఖజానాకు గండి..

ఎన్నికల కోడ్‌తో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన కారణంగా రిజిస్ట్రేషన్ల శాఖ లో ఆదాయం పడిపోయి, ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతోంది. నెలలో సగటున 1016 రిజిస్ట్రేషన్లు జరిగిన పక్షంలో సుమారు రూ. 3 కో ట్లపైచిలుకు ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరుతుంది. కాగా సబ్ రిజిస్ట్రార్‌లు ఎవరు ఎప్పుడు విధుల్లో ఉంటారో తెలియని పరిస్థితుల కారణంగా ఆదాయంలో భారీ తేడాలు నమోదవుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్‌లు తరుచుగా మారుతుండటంతో నెలలో సగటు ఆదాయం రూ. కోటికి పడి పోతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

నాలుగేళ్లలో 10 మందికి పైగా..

మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గడిచిన నాలుగేళ్ల కాలంలో ఏకంగా 11 మంది సబ్ రిజిస్ట్రార్లు మారడం పరిస్థితికి అద్దం పడుతోం ది. 2013లో మంచిర్యాల పర్మినెంట్ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీక రించిన రాంబాబు 2019 ఆగస్టులో ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్‌లు విధుల్లో చేరినప్పటికీ నెలల వ్యవధిలోనే ఇతర ప్రాం తాలకు బదిలీపై వెళుతున్నారు. రాంబాబు ఉద్యోగ విరమణ చేసిన అనం తరం ఆదిలాబాద్‌లో పని చేస్తున్న శ్రీధర్ రాజు 2019లో సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. కేవలం మూడు నెలలకే 2020 జనవరిలో ఆయనను బదిలీ చేశారు. అనంతరం 2020 ఫిబ్రవరిలో బాధ్యతలు చేపట్టిన రవికాంత్ మూడు నెలలపాటు మే వరకు విధులు నిర్వహిం చారు. జూన్ 2020లో విధుల్లో చేరిన అప్పారావు డిసెంబరులో బదిలీ అయ్యారు. తరువాత మురళీకృష్ణ 13 నెలలపాటు సబ్ రిజిస్ట్రార్‌గా కొనసా గినప్పటికీ ఆ మధ్యకాలంలో మూడు సార్లు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లి వచ్చారు. ఇమ్రాన్‌ఖాన్ 6 నెలలు, నరేష్‌కుమార్ 4 నెలలు, రాము 9 తొమ్మిది నెలలపాటు విధుల్లో కొనసాగినా మధ్యకాలంలో రెండు సార్లు దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లారు. అనంతరం వచ్చిన రాజశేఖర్ రెడ్డి 3 నెలలు, బాలకిషన్ 6 నెలలపాటు విధుల్లో కొనసాగారు. గ్రూప్-1 పరీక్షల పేరుతో ఇటీవల ఆయన దీర్ఘకాలిక సెలవు పెట్టారు. దీంతో ఇంచార్జిగా అశోక్ బాధ్యతలు తీసుకోగా ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్‌గా కొనసాగుతు న్నారు. రెండు మూడు రోజుల్లో ఆయన కూడా రిలీవ్ కానుండగా, మరో అధికారి బాధ్యతలు స్వీకరిస్తారనే ప్రచారం జరుగుతోంది.

నెలల తరబడి..

ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌ల కారణంగా కొన్ని రకాల పనులు నెలల తర బడి పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇన్‌చార్జిల హయాంలో కేవలం సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, మార్ట్‌గేజ్, లీజ్ డీడ్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్లు మాత్రమే జరుగుతున్నాయి. పార్టేషన్ డీడ్, రిలీజ్ డాక్యుమెంట్లు, లీజ్ డీడ్, మార్పిడి లేదా రద్దు డాక్యుమెంట్లు, వీలునామాలు, దత్తత డీడ్, ట్రస్టులకు సంబంధించిన డాక్యుమెంట్లు సుదీర్ఘంగా పెండింగులో ఉంటు న్నాయి. ఆయా రిజిస్ట్రేషన్లు రిస్క్‌తో కూడుకున్నవి కావడంతో ఇన్‌చార్జిలు ఆ పనులు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. దీంతో ఆయా విభాగా లకు చెందిన వినియోగదారులు సబ్ రిజిస్ట్రార్ కారాలయం చుట్టూ చెప్పు లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపుమీద ఉండటం, డాక్యుమెంటేషన్ అధికంగా జరుగుతుండ డంతో వివాదాల్లో చిక్కుకొనే ప్రమాదం ఉంటుందనే కారణంతో అధి కారులు ఇక్కడ ఎక్కువ కాలం పని చేయడానికి ఇష్టపడడం లేదని తెలు స్తోంది. దీంతో ఏదో సాకు చూపుతూ దీర్ఘకాలిక సెలవులపై వెళ్తున్నట్టు తెలుస్తోంది.

రెగ్యులర్ అధికారిని నియమించాలి..

- శ్రీనివాసచారి, మంచిర్యాల



మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెగ్యులర్ అధికారి లేనికార ణంగా పలు పనులు సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉంటున్నాయి. ఎవ రు ఎప్పుడు డ్యూటీలో ఉంటారో తెలియని పరిస్థితులు ఉన్నాయి. పెండిం గులో ఉన్న పనులు చేసేందుకు ఇన్‌చార్జిలు ఇష్టపడడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారు లు చొరవ తీసుకుని రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్‌ను నియమించాలి.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

లక్షెట్టిపేటరూరల్, జూలై 7: యువత మత్తు పదార్థాలు, గంజాయికి దూరంగా ఉండాలని లక్షెట్టిపేట ఎస్‌ఐ పోచంపల్లి సతీష్ సూచించారు. ఆదివారం లక్షెట్టిపేట పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని, మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇది సరైంది కాదన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. పట్టణంలో యువత ర్యాష్ డ్రైవింగ్ మానుకోవాలని సూచించారు. లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు.

దరఖాస్తులకు ఆహ్వానం

కాసిపేట, జూలై 7: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, గృహజ్యోతి పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహలక్ష్మి కోసం గ్యాస్ సబ్సిడీ పొందని వారు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, గ్యాస్ బుక్‌తో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంటు కోసం కరెంటు బిల్లు, ఆదార్‌కార్డు జత చేసి మండల ఎంపీడీ వో కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


కోటపల్లిలో బోనాలతో పోచమ్మ ఆలయానికి వెళ్తున్న మహిళలు

కోటపల్లి, జూలై 7: మండలంలోని సిర్సా గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యేటా ఆచారం ప్రకారం మహిళలు బోనాలను అలంకరించి డప్పు చప్పుళ్లతో భారీ ఎత్తున బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మవారికి బోనం కుండలో తీసుకువచ్చిన ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ తల్లి కోసం పెంచిన కోడి పుంజులు, గొర్రెలను పోచమ్మ తల్లి సన్నిధిలో బలిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు పెద్దింటి పున్నంచంద్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జన్నారం: పొనకల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ, ఎల్లమ్మ దేవతల బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలను బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయాల వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్, పొనకల్ పట్టణాధ్యక్షుడు పోడేటి సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, రవిగౌడ్, శంకర్‌గౌడ్, సతీష్‌గౌడ్, లింగాగౌడ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, జూలై 7: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలుసుకొని గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకొని మంచి, చెడుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు.

మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

మందమర్రిటౌన్, జూలై 7: పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేలా కృషి చేయాలని కోరుతూ మున్సిపాలిటీ ఎన్నికల సాధన కమిటీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికలు లేకపోవడంతో అధికారుల్లో జవాబుదారితనం లోపించిందని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు హర్షణీయం

చెన్నూరు, జూలై 7: చెన్నూరులోని జోడు వాగుల వద్ద రోడ్డు మరమ్మతుల కోసం కేంద్ర మంత్రితో మాట్లాడి రూ. 80 లక్షల నిధులు మంజూరు చేయించి పనులు చేయించడం హర్షణీయమని కాంగ్రెస్ నాయకులు అయిత హేమంతరెడ్డి అన్నారు. ఆదివారం జోడు వాగుల వద్ద రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే చొరవతో రోడ్డుకు మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రోడ్డును పట్టించుకోలేదని, దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. మూడు రోజుల క్రితం రోడ్డును పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు దగ్గరుండి పనులను ప్రారంభించారని తెలిపారు. దీంతో వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏజీపీగా వేల్పుల సత్యం


సత్యం

లక్షెట్టిపేటరూరల్, జూలై 7: లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా న్యాయవాది వేల్పుల సత్యం ఎంపికయ్యారు. లక్షెట్టిపేట మండలం బలరావుపేట గ్రామానికి చెందిన సత్యం 2015లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకుని అప్పటి నుంచి 2018 వరకు హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2019 నుంచి లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం నియమించిన ఏజీపీలను తొలగించింది. ఇటీవల వారి స్థానాల్లో భర్తీ చేసేందుకు నూతనంగా నోటిఫికేషన్ వెలువడగా సత్యంను ఎంపిక చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు వెల్లడించారు.

వన భోజనాలు

జన్నారం, జూలై 7: మండలంలోని రాంనగర్‌కు చెందిన మేదరి కులస్తులు వన భోజనాలు చేశారు. ఆషాడమాసం మొదటి ఆదివారం సందర్భంగా పట్టణ శివారులోని శ్రీ కేతేశ్వర కంకాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో వంటలు చేసుకుని అక్కడే వన భోజనాలు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మేదరి సంఘం నాయకులు, మేదరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నిరసన దీక్షలు

శ్రీరాంపూర్, జూలై 7: బొగ్గు గనుల వేలంను నిరసిస్తూ సోమవారం ఉదయం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట సోమవారం ‌నుంచి 13వ తేదీ వరకు రిలే దీక్షలు నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని, కార్యకర్తలు, భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు వ్యాసరచన పోటీలు

- ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కళామంచ్ కన్వీనర్ అక్షిత

చెన్నూరు, జూలై 7: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం చెన్నూరులోని శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కళామంచ్ కన్వీనర్ అక్షిత తెలిపారు. స్థానికంగా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు హాజరై ప్రతిభను చాటుకోవాలని కోరారు. దీని కోసం తగిన చర్యలు తీసుకుంటునామని తెలిపారు. సమావేశంలో తిరుపతి, సతీష్, రంజిత్, దివ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

బెల్లంపల్లి(తాండూర్), జూలై 7: తాండూర్ మండలంలోని రాజీవ్‌నగర్, మాదారంటౌన్‌షిప్, రేచిని గ్రామాల్లో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలకర శంకర్, ఆయిల్ల గణేష్, కృష్ణ, లక్ష్మణ్, స్వామి, గోపి, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. చెన్నూరు మండల అధ్యక్షుడు మల్లేష్ మాదిగ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్ మాదిగ,రమేష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్: పట్టణంలోని రాయల్ చౌరస్తాలోమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయకులు డాక్టర్ జానపాటి శరత్‌బాబు హాజరై జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ నియోజక వర్గం ఇన్‌చార్జీ చుంచు శంకర్ వర్మ, సీనియర్ నాయకులు మోతే పోచయ్య, దశరథం, సత్యం, బోస్, రాయమల్లు, దివ్యాంగుల సంఘం నాయకులు రాజు, అప్పరావు, గుడిసెల రాజు పాల్గొన్నారు.



చెన్నూరులో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జైపూర్: మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలకు డాక్టర్ జానపాటి శరత్‌బాబు, సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రేగుంట చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రటరీ , సుందిళ్ల మల్లేష్, శ్రీనివాస్‌లు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెగడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు.

లక్షెట్టిపేటరూరల్: దళిత జాతి అభివృద్ధి కోసం మందకృష్ణ మాదిగ నిరంతరం ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నారని అంబేద్కర్‌యువజన సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు కల్లెపల్లి విక్రమ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనం ఆవరణలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ కొల్లూరి రవికుమార్, దర్శనాల నవీన్, ఈశ్వర్, వెంకటేష్, మహేష్, దుర్గా ప్రసాద్, శివ, లడ్డు,రాకేష్ పాల్గొన్నారు.


నస్పూర్‌లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ శరత్‌బాబు

ఉసురు తీస్తున్న విద్యుత్ తీగలు

- మృత్యువాత పడుతున్న ప్రజలు, మూగజీవాలు
- ఏడాది వ్యవధిలో 16 మంది, 63 పశువులు మృతి
- నివారణ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్


బెల్లంపల్లిలో చెట్లకు తాకుతున్న విద్యుత్ వైర్లు

బెల్లంపల్లి, జూలై 7: జిల్లాలో యేటా విద్యుత్ ప్రమాదాలతో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. అంతకంటే ఎక్కువ సంఖ్యలో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి.ప్రధానంగ వర్షాకాలంలో ఈ ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రమాదాలు ప్రధానంగా పొలాల వద్ద , ఇండ్లపైన 11కేవీ విద్యుత్ వైర్లు ఉండడం , రైతులు బోర్లు, మోటార్లు వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో విద్యుతాఘాతంతో ప్రాణాలు పోతున్నాయి. అలాగే పలు ప్రాంతాల్లో పంట పొలాల వద్ద వంగిపోయిన స్తంభాలు ఉండడం, చేతికి అందే విధంగా విద్యుత్ వైర్లు ఉండడం, హై ఓ ల్టేజీ, లో ఓల్టేజీ సమస్యతో విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే కొందరు విద్యుత్ వాడకంలో నిర్లక్ష్యం చేస్తుండడంతో సైతం ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి మనుషులు, పశువులు మృతిచెందుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను, విద్యుత్ వైర్లను సరి చేసి ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెరుగుతున్న ప్రమాదాలు..

జిల్లాలో యేటేటా ప్రమాదాలు పెరుగుతున్నాయి. 2021-22లో విద్యుత్ షాక్‌తో 27 మంది మృత్యువాత పడగా 108 పశువులు మృతిచెందాయి. 2022-23లో 27 మంది విద్యుత్ షాక్‌తో మృతిచెందగా 78 మూగజీ వాలు మృత్యువాత పడ్డాయి. 2023-24లో 16 మంది ప్రాణాలు కోల్పోగా, 63 పశువులు మృతిచెందాయి. యేటా జిల్లాలో విద్యుత్ ప్రమాదాలతో మనుషులతో పాటు మూగ జీవాలు మృత్యువాత పడుతుండడం పెరుగుతూనే ఉంది. అలాగే విద్యుత్ షాక్‌తో ఎవరైనా వ్యక్తి మృతి చెందితే రూ. 5 లక్షల నష్టపరిహారం అందుతుంది. పశువులు మృతి చెందితే రూ. 40 వేలు , మేక మృతిచెందితే రూ. 7 వేల వరకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం అందిస్తున్నారు. వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతిచెందిన సమయంలో సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు ఎఫ్ఐఆర్ కాపీతో పాటు పోస్టుమార్టం రిపోర్టు జత చేసి జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు అందించాలి. అలాగే పశువులు మృతిచెందితే పశువైద్యాధికారి విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు తీర్మానం కాపీని అందజేస్తే పరిహారం వస్తుంది.

వినియోగదారులు, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రమాదాల నివారణకు వినియోగదారులు, రైతులు జాగ్రత్తలు పాటించాలి. రైతులు పొలానికి నీరు పెట్టే సమయంలో స్టార్టర్లకు , మోటార్లకు విద్యుత్ వైర్లు తగలడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఐఎస్ఐ మార్కు ఉన్న విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలి. ఎర్తింగ్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. ఏదైనా సమస్య ఉంటే స్థానికంగా ఉండే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలి. రైతులు పంటలను రక్షించుకోవడానికి పొలం చుట్టూ కంచెకు కరెంటును వినియోగించకూడదు. వర్షం పడుతున్నప్పుడు చేతులు నీటితో తడిసి ఉన్నప్పుడు విద్యుత్ సరఫరా చేసే పరికరాలు స్తంభాలను ఆన్, ఆఫ్ స్విచ్‌లను తాకవద్దు.

- శ్రావణ్‌కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ


జన్నాపూర్‌కు వెళ్లే దారిలో వంగిన విద్యుత్ స్తంభం

ప్రమాదాలకు కారణాలు ఎన్నో..

జిల్లా వ్యాప్తంగా ప్రజలు, మూగ జీవాలు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోవడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. రైతులు ముఖ్యంగా వర్షాకాలం సమీపంలో పంటలు వేసేందుకు సిద్ధమవుతుంటారు. భారీ వర్షాలకు, గాలులకు విద్యుత్ తీగల తెగి కింద పడుతుంటాయి. వీటిని గమనించని ప్రజలు తీగలకు తాగి మృత్యువాత పడుతున్నారు. వర్షాకాలంలో పచ్చిగా ఉన్న సమయంలోనే పొలాల్లో నీటి కోసం మోటార్లను ఆన్‌చేస్తూప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 11కేవీ విద్యుత్ తీగలు పొలా మధ్య, కొన్ని చోట్ల ఇండ్లపై నుంచి లైన్ వెళ్తుంది. అక్కడ నిర్మాణాలు లేని సమయంలో వాటిని ఏర్పాటు చేశారు.ప్రస్తుతం ఇండ్లు నిర్మించుకోవడంతో ఏ చిన్నపాటి వర్షం పడినా ఇండ్లకు ఆ వైర్లను విద్యుత్ సరఫరా అయి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు సైతం చోటు చేసుకుంటున్నాయి. అలాగే ఇండ్లపై నుంచి 11కేవీ విద్యుత్ వైర్లు ఉండడంతో కొందరు ఇంటిపైన బట్టలు ఆరేస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తాకడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంతేకాకుండా కొందరు నిర్లక్ష్యంగా విద్యుత్ సరఫరా రాకపోవడంతో విద్యుత్ వైర్లను సరి చేస్తుండగా, మరికొందరు సెల్‌ఫోన్ చార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్‌తో మృతిచెందుతున్నాయి. అలాగే హై ఓల్టేజీ, లో ఓల్టేజీ విద్యుత్ సమస్యలు ఉండడంతో పాటు పొలాల్లో, అటవీ ప్రాంతాల్లో వేటగాళ్లు అటవీ జంతువుల కోసం విద్యుత్ ఉచ్చులు పెడుతుండడంతో వాటికి తగిలి మృతిచెందుతున్న సంఘటనలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఎక్కువ శాతం వర్షాకాలంలో ప్రజలు, పశువులు మృత్యువాత పడుతున్నారని, అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కరపత్రాలను పంపిణీ చేస్తే విద్యుత్ ప్రమాదాలు తగ్గే అవకాశాలుంటాయని పలువురు చెబుతున్నారు.